క్లుప్తంగా

తాడ్వాయిలో బీజేపీ బైక్ ర్యాలీ



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలో శుక్రవారం బీజేపీ నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. జహీరాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బీబీపాటిల్‌కు మద్దతుగా తాడ్వాయి మండల కేంద్రం నుంచి దేమికలాన్, కన్కల్, కరడ్‌పల్లి మీదుగా గాంధారి మండల కేంద్రానికి బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఉపాధి పనులపై ఎంపీడీవో విచారణ



గాంధారి(ఎల్లారెడ్డి) : మండల పరిధిలోని ముదెల్లిలో ఉపాధి కూలీలతో సొంత పనులు చేయించారనే ఫిర్యాదుపై గ్రామాన్ని సందర్శించి విచారణ చేసినట్లు ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు. ఎఫ్ఏ దత్తు గురువారం ఉపాధి కూలీలతో సొంత పొలంలో వరి కోయించాడని గ్రామస్తులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎంపీడీవో ఏపీవో మహేశ్‌తో కలిసి శుక్రవారం విచారణ చేశారు. కూలీలతో మాట్లాడారు. చెరువుకు ట్రాక్టర్లు రాలేదని, కాలువ పనులు సాగలేదని కూలీలు విచారణలో పేర్కొన్నారు. దీంతో పక్కనే ఉన్న ఎఫ్ఏ దత్తు పొలాన్ని కోసినట్లు వారు పేర్కొన్నారు. కూలీలకు హాజరు వేయలేదు, వనసేవకులు కూడా పొలం కోసేందుకు వెళ్లగా వారికి మాత్రం హాజరు వేసినట్లు ధృవీకరించినట్లు ఎంపీడీవో గుర్తించారు. తుదుపరి చర్యల నిమిత్తం విచారణ వివరాలను డీఆర్‌డీవోకు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి సంపత్, గ్రామస్తులున్నారు.

అంబేడ్కర్ సంఘం నూతన కార్యవర్గం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఎండ్రియాల్ గ్రామంలో శుక్రవారం అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డంబాబు సాయికుమార్, ఉపాధ్యక్షుడిగా కొర్ని బాలురాజు, కార్యదర్శిగా గైనిలింగం, కోశాధికారిగా బదనకంటి సంతోష్, సలహాదారులుగా గైని సంజీవ్, గడ్డంరవి, కొర్ని లక్ష్మన్, కొత్తపల్లి శేఖర్, కొర్నిబాలురాజు, గడ్డం సత్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మోదీ పథకాలను వివరించాలి



భిక్కనూరు : మోదీ అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించాలని, తద్వారా ఓట్లు అభ్యర్థించాలని బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేశ్ అన్నారు. శనివారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడోసారి ప్రధానిగా మోదీ ఎన్నిక అవడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు అత్తెల్లి తిర్మలేష్, నేతలు పావని, ప్రమీల, బాల్‌రెడ్డి, సుజీత్, సిద్దరాములు, ప్రవీణ్ తదితరులున్నారు.

అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి




బాన్సువాడ రూరల్ : ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని మహనీయుల ఉత్సవ కమిటీ బాన్సువాడ డివిజన్ ఇంచార్జి అయ్యాల సంతోష్ కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని రాజారాం దుబ్బలో మహనీయుల ఉత్సవాల గురించి స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి అంజయ్య, అమర్, సిద్దప్ప, రాజు, దుర్గప్రసాద్,సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

సదాశివనగర్‌లో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : ఈ నెల 14న అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఎస్సీసెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు బంటు భూమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



పిట్లం(జుక్కల్): పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట చలివేంద్రాన్ని శుక్రవారం ముకుందరెడ్డి కాలనీ, కాంప్లెక్స్ సభ్యులు ప్రారంభించారు. పిట్లం కాలనీ వ్యవస్థాపకులు ముకుందరెడ్డి జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రంను ప్రారంభించారు.

ప్రకృతి వనాలపై పట్టింపేది..?

- సంరక్షణకు నోచుకోని చెట్లు
- కన్నెత్తిచూడని అధికారులు
- నస్రుల్లాబాద్‌లో మొక్కలు ధ్వంసం



నస్రుల్లాబాద్ పల్లెప్రకృతి వనంలో తొలగించిన మొక్కలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలను అధికారులు గాలికి వదిలేశారు. ఇది వరకు సర్పంచ్‌లు ఉన్న సమయంలో బాధ్యత సర్పంచ్‌లు వహిస్తూ వాటిని అనునిత్యం కాపాడేవారు. కాని ప్రత్యేక అధికారులు వచ్చిన నాటి నుండి పల్లె ప్రకృతి వనాల వైపు కన్నెత్తి చూడటం లేదు. దీనితో అందులోని మొక్కలు ఎండిపోయి వాడిపోతున్నాయి.

నేలమట్టమైన మొక్కలు

రోడ్డుకు ఇరు వైపులా నాటిన మొక్కలు, హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను పశువులు మేస్తే అందుకు బాధ్యుడిగా యజమానికి జరిమాన విధించిన ఘటనలున్నాయి. కాని ప్రత్యేక అధికారులు వచ్చిన నాటి నుంచి మండలంలోని బొమ్మన్ దేవ్ పల్లి, కామిశెట్టి పల్లి, బస్వాయి పల్లి, మైలారం బొప్పాస్ పల్లి గ్రామాల్లో మొక్కలు ఎండిపోయి వాడిపోయాయి. అయితే ఓ అడుగు ముందుకు వేసి నస్రుల్లాబాద్ గ్రామంలో రామాలయంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతివనంలో మొక్కలన్నీ తీసేశారు. ఒకప్పుడు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కూడా నర్సరీ నిర్వహణపై ప్రశంసలు కురిపించారు. అటువంటి పంచాయతీ పరిధిలో ప్రకృతి వనంలో మొక్కలను తొలగించారు. అయితే ఈ పని కేవలం అధికారుల విధి నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని ప్రజలు వాపోతున్నారు. ముందుచూపు ఆలోచించకుండా రామాలయం ప్రాంగణంలో ప్రకృతివనం పెట్టారని ఆరోపిస్తున్నారు. వచ్చే శ్రీరామనవమి నాటికి రథం తిరగడం రాదన్న ఉద్దేశంతో ఓ వరుసలో ఉన్న మొక్కలన్ని తొలగించారు. అయితే విషయం ఉన్నతాధికారుల దృష్టిలో పడకుండా స్థానిక అధికారులు జాగ్రత్త పడుతున్నట్లు తెలిసింది.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



బీర్కూర్‌లో పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

బాన్సువాడ : బీర్కూర్‌లో గ్రోమోర్ దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వరి పంట పొల్లు పోవడంతో బాధిత రైతుల ఫిర్యాదు మేరకు పలువురు శాస్త్రవేత్తలు శుక్రవారం ఆయా పంటలను పరిశీలించారు. వరి పంట కోత దశలో పూర్తిగా పొల్లు పోవడం, కొంకి రావడంతో రైతులు వ్యవసాయాధికారులకు, పోలీస్‌స్టేషన్‌లో, రెవెన్యూ అధికారులకు గ్రోమోర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. నష్టపోయిన రైతుల ఫిర్యాదు మేరకు జగిత్యాల, కూనారం, రుద్రూర్ వరి పరిశోధన కేంద్రాలకు సంబంధించిన శాస్త్రవేత్తల బృందం బీర్కూర్‌లో వరి పంటలను పరిశీలించారు. పంటలకు సబంధించిన వివరాలు సేకరించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కూనారం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీధర్ సిద్ది, ఆగ్రోనమి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన జగిత్యాల్ సైంటిస్ట్ డాక్టర్ రజినీకాంత్, సీడ్ అండ్ సైన్స్ ప్రాంతీయ వ్య వసాయ పరిశోధన రుద్రూర్ సీనియర్ సైంటిస్ట్ కిషోర్ చైతన్య, కృషి విజ్ఞాన కేంద్రం కీటక శాస్త్రవేత్త విజయ్‌కుమార్, సహాయ సంచాలకులు బాన్సువా డ వీరస్వామి, ఏవో కమల, సీనియర్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణ్‌కుమార్, గ్రోమోర్ ప్రతినిధులు ఉన్నారు.

వానరాలకు తప్పని నీటితిప్పలు



మద్నూర్(జుక్కల్) : వేసవిలో మనుషులకే కాకుండా పశువులకు కూడా గొంతెండిపోతోంది. అడవిలో ఉండాల్సిన కోతులు, జింకలు జనల్లోకి వస్తున్నాయి. మండల కేంద్రంలో శుక్రవారం ఆటవీ ప్రాంతం నుండి వచ్చిన కోతులు నీటి కోసం తంటాలు పడ్డాయి. ఇళ్ల బయట ఏర్పాటు చేసిన ట్యాంకులోంచి నీరు తాగి సేద తీరాయి. అధికారులు గ్రామాల్లో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టిల్లో నీరు నిలువ ఉంచకపోవడంతోనే పశువులుతాగునీటికి అల్లాడుతున్నాయనిపలువురుపేర్కొంటున్నారు.

కార్యకర్తలు అధైర్యపడొద్దు



మాట్లాడుతున్న ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు

కామారెడ్డి రూరల్ : బీఆర్ఎస్ పార్టీ నుంచి కొంత మంది స్వార్థంతో వెళ్లే వారిని చూసి అధైర్యపడొద్దని, పార్టీకి రానున్నవి అన్ని మంచి రోజులేనని కార్యకర్తలకు కామారెడ్డి ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు భరోసా కల్పించారు. శుక్రవారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడాలన్నారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా కమ్మరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ధర్మగోని రాజాగౌడ్, యూత్ అధ్యక్షుడిగా అంతి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గట్టగోని గోపిగౌడ్ ఉన్నారు.

మలిదశ ఉద్యమకారుల వినతి



గజ్జెలకాంతంను కలిసిన బాన్సువాడ ఉద్యమకారులు

బాన్సువాడ : మలిదశ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం హైదరాబాద్‌లో మలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాంతంను బాన్సువాడ ఉద్యమ కారులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారుల సంఘం బాన్సువాడ అధ్యక్షులు మాసాని శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు అందాల్సిన పరిహారం ప్రభుత్వం నుంచి ఇప్పించేందుకు కృషి చేయాలని అన్నారు. హైదరాబాద్‌కు వెళ్లిన వారిలో మలిదశ ఉద్యమకారులు ఉడుత గంగాధర్, చందు, విజయ్‌కుమార్, కృష్ణ, సత్యనారాయణ, సాయిబాబా తదితరులు ఉన్నారు.

కన్యకా పరమేశ్వరి అమ్మవారికి బంగారం వితరణ



ఆలయ కమిటీ సభ్యులకు బంగారం అందజేస్తున్న యాదనాగేశ్వరరావు

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వ్యాపారవేత్త యాద రాజ్యలక్ష్మి-యాద నాగేశ్వరరావు దంపతులు అమ్మవారి ఆభరణాల కోసం 10 గ్రాములు బంగారాన్ని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, ముఖ్య సలహాదారుడు విశ్వనాథుల మహేష్ గుప్తా, కోశాధికారి విశ్వనాథుల రాజేందర్ తదితరులున్నారు.

యథేచ్ఛగా కల్తీమద్యం అమ్మకాలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని వైన్ షాప్‌లో ఇష్టారాజ్యంగా కల్తీ మద్యం విక్రయిస్తున్నారని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు, వైన్ షాపు యజమానులు కుమ్మక్కై, కల్తీ మద్యం విక్రయిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. సదరు మద్యం షాప్‌లో గోవా, కర్ణాటక రాష్ట్రాకు సంబంధించి బీర్లు అమ్ముతున్నారని, కామారెడ్డిలో దొరికే కల్తీమద్యం తీసుకొచ్చి ఇక్కడ అమ్ముతున్నారని వారు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాణ్యమైన మద్యం విక్రయించాలని ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా పోచమ్మ ఆలయ వార్షికోత్సవం



గాంధారి(ఎల్లారెడ్డి) : మండల పరిధిలోని గండివేట్‌లో శుక్రవారం పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఇంటికో బోనం చొప్పున అమ్మవారికి సమర్పించారు. ఈ ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మత్తడి పోచమ్మ పండగ



మద్నూర్(జుక్కల్) : మండలంలోని సుల్తాన్‌పేట్‌లో శుక్రవారం గ్రామస్తులు మత్తడి పోచమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. రైతులు ఎడ్ల బండ్లతో అమ్మవారి ఆలయంలో ప్రదక్షిణలు చేశారు.

వైభవంగా ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన ముత్యాల పోచమ్మ ఆలయం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో అందంగా నిర్మించిన ముత్యాల పోచమ్మ ఆలయంలో అర్చకులు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనను నిర్వహించారు. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే ఆలయాన్ని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం చేశారు.

భారీమెజార్టీతో గెలిపించండి



తాడ్వాయి మండల కేంద్రంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : రాబోయే ఎంపీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్‌షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషిచేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని మాగార్డెన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడిన వారికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు. బీబీపాటిల్ పదేళ్లుగా ఎంపీగా ఉన్నా ఫలితం సున్నా అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు అకిల్‌రావు,మహేందర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి పాల్గొన్నారు.

రాజంపేటలో..

రాజంపేట: రాజంపేట మండల బస్వన్నపల్లి రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో రాజంపేట మండలం ఎల్లారెడ్డి నియోజకవర్గం గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చేటట్టు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి, ఉపాధ్యక్షులు భీమరి శ్యామయ్య, శ్రీధర్, భన్సినాయక్, జనరల్ సెక్రటరీ సంతోష్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఎస్టీ అధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు సల్మాన్, ఉపాధ్యక్షులు సుభాష్ నాయక్, శంకరిగారి బాలరాజ్, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి తదితరులున్నారు.

కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి



కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్

ఎల్లారెడ్డి రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మండలంలోని గండి మాసానిపేట, అడవి లింగాల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు విద్యుత్, నీటిసౌకర్యం, కల్పించడంతోపాటు లారీల కొరత లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఫోర్స్‌మెంట్ సురేష్ సొసైటీ కార్యదర్శి విశ్వనాథం తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు



కామారెడ్డి రూరల్/కామారెడ్డి టౌన్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సరంపల్లిలోని గిరిజన సంక్షేమ ప్రభుత్వ జూనియర్ కళాశాల వసతి గృహంలో శుక్రవారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 116 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేసినట్లు నేత్ర వైద్య సహాయకుడు హరికిషన్ రావు తెలిపారు. ముగ్గురు విద్యార్థులను హైదరాబాదులోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఆర్‌బీఎస్‌కే వైద్యులు క్రాంతి కుమార్, నికత్, ప్రిన్సిపల్ బి అమర్ సింగ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించండి



బాన్సువాడ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ మెజార్టీ చూసి ప్రతి పక్షాలకు దిమ్మదిరగాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం బాన్సువాడలో తన నివాసంలో నియోజకవర్గానికి చెందిన పలువురు తనను సన్మానించిన అనంతరం మాట్లాడారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు.

ఆధ్యాత్మికం

రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు



నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలను శుక్రవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ప్రతి రూపాలను లందకు తీసుకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిశోర్ దొర, వెంకటేశం తదితరులున్నారు.

నల్లపోచమ్మ ఆలయాభివృద్ధికి విరాళం



దోమకొండ : మండల కేంద్రంలోని కుడిచెరువు వద్ద ఉన్న నల్ల పోశమ్మ ఆలయ అభివృద్ధికి శుక్రవారం దోమకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొమ్మెర గాయత్రి-శ్రీనివాస్ దంపతులు రూ.21,101 అందజేశారు. వారి కుమారుడు రోహిత్ చేతుల మీదుగా ఆలయ కమిటీ అధ్యక్షుడు బాపురెడ్డి, కోశాధికారి కదిరె మోహన్ రెడ్డికు నగదును అందజేశారు. కార్యక్రమంలో మార్కండేయ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొమ్మెర గంగాధర్ తదితరులున్నారు.

శారదా ఆదిశంకర ఆలయంలో..

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి హౌసింగ్‌బోర్డు కాలనీ శారదా ఆదిశంకర ఆలయంలోని ఆంజనేయ స్వామి ఆలయ సుందరీకరణ పనులకు పట్టణానికి చెందిన అమరిశెట్టి రాజేశ్వర్ శుక్రవారం 15వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కే.మహిపాల్‌రెడ్డి, ప్రతినిధులు, అర్చకులు పాల్గొన్నారు.

సరస్వతి ఆలయంలో పూజలు



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి పట్టణ పరిధిలోని ఇల్చిపూర్ శివారులో కొలువుదీరిన సరస్వతి మాత ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు దత్తాద్రిశర్మ, విజయ్‌పాండేల ఆధ్వర్యంలో అభిషేకాలు చేశారు. ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్ పటేల్, కోలల సిద్దాగౌడ్ తదితరులున్నారు.

శబరిమాత ఆశ్రమంలో పల్లకి సేవ



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలో శుక్రవారం భక్తులు పల్లకీ సేవ నిర్వహించారు. వివిధ రకాల పూలతో శబరిమాత ప్రతిమ, దివ్యసమాధి, పాదుకలను అందంగా అలంకరించి పూజలు చేశారు. అన్నదానం చేశారు.

మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మైలారం గ్రామంలో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు.

వైభవంగా అంబ బాయమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



బాన్సువాడ రూరల్ : మండలంలోని బోర్లంలో నూతనంగా నిర్మించిన అంబ బాయమ్మ ఆలయాన్ని శుక్రవారం వేదపండితులు గోవింద్ శర్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో గూల ఎర్రపోచవ్వ, సత్తవ్వ, సందీప్, దామరంచ సాయిలు తదితరులున్నారు.

సంక్షిప్తం

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఈ నెల 13న సాయంత్రం 4 గంటలకు జిల్లా కేంద్రంలోని పార్శి రాములు కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు ఎంపీపీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిప్పిరి ఆంజనేయులు తెలిపారు.

కార్యకర్తల సమావేశాన్ని సక్సెస్ చేయాలి

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని రామారెడ్డి ఎంపీపీ దశరత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అన్నారంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రాజాగౌడ్‌తో కలిసి ఎంపీపీ దశరత్‌రెడ్డి మాట్లాడుతూ శనివారం కామారెడ్డిలో నిర్వహించే సమావేశానికి కార్యకర్తలు తప్పక హాజరుకావాలన్నారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు అన్నారం, రెడ్డిపేట, మద్దికుంట, స్కూల్ తండా, జగదాంబ తండాలో కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారెడ్డి దశరత్ రెడ్డి, మండల ఎంపీటీసిల ఫోరం అధ్యక్షుడు గర్గుల్ రాజాగౌడ్ తదితరులున్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని కొండాపూర్ తండాలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులను శుక్రవారం శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి పరామర్శించారు. వారికి అండగా ఉంటామని హామీనిచ్చారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో..

మండలంలోని కొండాపూర్ తండాలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో నివాసం గుడిసెలు కాలిపోయిన బాధితులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ పరామర్శించారు. బాధితులకు బియ్యం పంపిణీ చేశారు. అండగా ఉంటామని పేర్కొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని తెల్గాపూర్, సింగితం గ్రామాలకు చెందిన పలువురు యువకులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు బీజేపీ పార్టీలో చేశారు. ప్రధాని నరేంద్ర మోదిని మరోమారు ప్రధానిని చేయడం లక్ష్యంగా బీజేపీలో చేరుతున్నామని యువకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అనిల్‌సేట్, రాజు, సతీష్ తదితరులు ఉన్నారు.

జాతీయ రహదారిపై అంధకారం



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : జాతీయ రహదారి 161 వంతెనలపై, కింద్రిప్రాంతంలో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో రాత్రివేళల్లో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. సంబంధిత జాతీయ రహదారి అధికారులు స్పందించి జాతీయ రహదారి వంతెనల కింద లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.